క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన జైలు సూపరింటెండెంట్



మహబూబ్‌నగర్ క్రైం: కలెక్టర్ బి.విజయేంది రను బుధవారం జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్ల కలెక్టర్‌గా నూతన్యంగా బాధ్యతలు చేపట్టిన క్రమంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలను ఏకం చేసేందుకే 'భారత్ జోడో'



సాక్షినెట్‌వర్క్: ప్రజలను ఏకం చేసేందుకు రాహుల్‌గాంధీ భారత్‌జోడోయాత్ర చేపట్టారని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ పాల్గొన్నారు. స్థానిక బోయపల్లి 16వ వార్డులో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. శిబిరంలో యభైకి పైగా మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- నవాబుపేటలోని ఆస్పత్రి పండ్లు పంపిణీ చేశారు. నాయకులు బంగ్లారవి, రాంచంద్రయ్య, రాజేష్, శ్రీహరి, రాజశేకర్, వెంకటయ్య, శ్రీనివాస్, ఆనంద్, మనికంఠ తదితరులు పాల్గొన్నారు.
- జడ్చర్లలో మాజీ ఎంపీపీ నిత్యానందం, జిల్లా కిసాన్ ఖేత్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ఖాజపాష, రఘు, సర్ఫరాజ్ పాల్గొన్నారు.
- దేవరకద్రలో నాయకులు ఆది హన్మంతరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వీరారెడ్డి, ఖాదర్, ఫారూఖ్, వెంకటేశ్, జమీల్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.
- భూత్పూర్ పట్టణంలో ఎమ్మెల్యే జి. మధుసుదన్‌రెడ్డి సతీమణి జి. కవిత కేక్ కట్ చేశారు. పట్టణ శాఖ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ గౌడ్, మశ్చేందర్, బోరింగ్ నర్సింహులు, శివరాములు, ఎల్లప్ప, వేణు, పవన్‌కుమార్, సురేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్



మూసాపేటలో అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే ఉన్నత శిఖరాలకు చేరి ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల జెడ్పీ హైస్కూల్‌లో ఎల్‌అండ్‌టీ సహకారంతో నిర్మించిన మరుగుదొడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా మూసాపేట పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశారు. మూసాపేటకు చెందిన మేకల జనార్దన్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్సులను ఎమ్మెల్యే ప్రారంభించి దాతను సత్కరించారు. మండలానికి చెందిన 7 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, టోల్‌ప్లాజా హెడ్ దీపామాడియా, పార్టీ మండలాధ్యక్షులు శ్రీహరి, శెట్టిశేఖర్, నాయకులు రామన్‌గౌడ్, బగ్గి కృష్ణయ్య, బాలనర్సిములు ఉన్నారు.



బోయపల్లి పాఠశాలలో..

చిన్నచింతకుంట: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీచైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నచింతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందించే దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ సువర్ణరాజు, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, అప్పంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ సురేందర్‌రెడ్డి,కోఆప్షన్ మెంబర్ మహిమూద్, పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని యుస్రా తాహేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి మండలంలో మొదటి ర్యాంకు సాధించినందుకుగాను బుధవారం జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సత్కరించారు.

యూనిఫాం, పుస్తకాల పంపిణీ

జడ్చర్ల టౌన్: మల్లెబోయిన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఏఎంఓ డి. శ్రీనివాసులు బుధవారం సందర్శించారు. పాఠశాల గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థుల ఆంగ్లం, గణితం సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాదిలో ఎంతమంది విద్యార్థులు ప్రవేశం తీసుకున్నారో విచారించారు. బుధవారం నూతనంగా పాఠశాలకు వచ్చిన ఇద్దరు చిన్నారులకు యూనిఫాంలు, పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో విద్యార్థుల సంఖ్యను మరింతగా పెంచేందుకు కృషిచేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్‌గౌడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బోయపల్లి ప్రాథమిక పాఠశాలలో..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 16వ వార్డు పరిధిలోని బోయపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం 'బడిబాట' ముగిసింది. కార్యక్రమంలో భాగంగా చివరిరోజు విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఏఎంఓ శ్రీనివాసులు, హెచ్‌ఎం తిరుమలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీట్, జేఈఈ మెయిన్స్‌లో వాగ్దేవి విద్యార్థుల హవా



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మహబూబ్‌నగర్‌లో వాగ్దేవి కళాశాల విద్యార్థులు ఇంటర్‌తో పాటు ఐఐటీ, జేఈఈ మెయి న్స్, జేఈఈ అడ్వాన్స్, నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి తెలిపారు. సాధార ణ విద్యార్థులను సైతం స్టేట్ ర్యాంకర్లుగా మార్చడానికి తాము శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. 2024 ఇంటర్ ఫలితాల్లో బైపీసీ మొదటి సంవత్సరం విభాగంలో 440 మార్కులకు 438 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించామని, రెండో సంవత్సరంలో 992 మార్కులు, 990 మార్కులతో విజయదుందుభి మోగించారని అన్నారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 466 మార్కులు సాధించారు. నీట్ వన్ క్లాస్ స్పెషల్ ప్రోగ్రాంతో 45 మంది విద్యార్థుల్లో 30కి పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించారని అన్నారు. జేఈఈ మెయిన్స్‌లో 99.12 పర్సంటైల్‌తో తమ విద్యార్థులు రాణించారన్నారు. గీతం యూనివర్సిటీ ఆలిండియా 41 ర్యాంకు మా విద్యార్థిని శ్రీయ సాధించిందని చెప్పారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి

రక్తహీనతపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న వైద్యాధికారి నరేష్‌చంద్ర

నవాబుపేట: రక్తహీనత నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం నుంచి కార్యక్రమాలు ప్రారంభించినట్లు మండల వైద్యాధికారి నరేష్‌చంద్ర వివరించారు. ఈ నెల 19 నుంచి వచ్చేనెల 3 వరకు కార్యక్రమాలు ఉంటాయన్నారు. బుధవారం చాకలపల్లిలో కార్యక్రమం ప్రారంభించారు. రక్తహీనతను ముందుగానే గుర్తిస్తే.. సత్వరమే చికిత్స చేసి స్వస్తి చేకూర్చే అవకాశం ఉంటుందన్నారు. రక్తహీనతకు సంబంధించి లక్షణాలను వైద్యసిబ్బందికి, ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో 60 మందికి రక్త పరీక్షలు చేశారు. అనుమానితులకు తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాములు, అవినాష్, జగదీష్, శరభలింగం, ఏఎన్‌ఎం పుష్పలత, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఎంపీటీసీ అంబిబాయి, రాములమ్మ, శేఖర్, చెన్నయ్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో వేగం పెంచాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ దేవన్న

గండేడ్/మహమ్మదాబాద్: ఉపాధిపనుల్లో పనుల వేగం పెంచాలని ఎంపీడీఓ దేవన్న తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. వర్షాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అవసరమున్న రైతులకు చేపలపెంపకం కోసం నీటి గుంతలను తవ్వించే ప్రయత్నం చేయాలన్నారు. తోటల పెంపకం కోసం మొక్కలు నాటేందుకు గుంతలను ఏర్పాటు చేయించాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధిహామీ క్షేత్రసహాయకులు తగిన అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధికూలీలకు పనిదినాలను బట్టి పనులను కల్పించాలని సూచించారు. ఇదివరకు చేసిన పనులకు వెంటవెంటనే డబ్బులు ఖాతాల్లో చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంపీఓ శంకర్‌నాయక్, ఏపీఓ హరిచ్చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు



తుల్జానాయక్ తండాలో పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈఓ మంజులాదేవి

మిడ్జిల్: మండలపరిధిలోని వేముల, ఈదులబావి తండా, తుల్జానాయక్ తండా, గొల్లవానికుంట తండా ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ మంజులాదేవి బుధవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మండల నోడల్ అధికారి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఇసుకట్రాక్టర్ స్వాధీనం

రాజాపూర్: మండల పరిధిలోని బీబీనగర్ శివారులోని వాగులో బుధవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ రవి తెలిపారు. బ్లూకోర్టు సిబ్బంది రామకృష్ణ రెడ్డి, రాజేందర్ గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మల్లేపల్లి వద్ద ట్రాక్టర్ పట్టుబడినట్లు వివరించారు. ఈమేరకు డ్రైవర్, కమ్ ఓనర్ వడ్డెశేఖర్‌పై కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు.

రూ. రెండు లక్షలు రికవరీ చేయాలి



రాజాపూర్: గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఉపాధిహామీ పనులను గ్రామాల ప్రజలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని రాజాపూర్ మండల ఎంపీపీ సుశీల పేర్కొన్నారు. బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధిహామీ పనుల్లో రైతుల వ్యవసాయ పనులు చేర్చి రైతులకు మేలుకలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని ఆమె పేర్కొన్నారు. సామాజిక తనిఖీల్లో రాజాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో బృందం సభ్యులు పర్యటిస్తే క్రీడాప్రాంగణాల్లో పనులు సక్రమంగా చేపట్టలేదని తేలిందన్నారు. ఈమేరకు రూ. రెండులక్షలకు పైగా రికవరీ చేయాలని అధికారులు పేర్కొన్నారు. తనిఖీలో అడిషనల్ డీఆర్‌డీఓ ముసాయిదాబేగం, ఏపీడీ శ్రీపాద, ఎంపీడీఓ మశ్చందర్, ఎంపీఓ వెంకట్‌రాములు, ఈజీఎస్ సిబ్బంది ఉపాధికూలీలు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు చర్యలు

కోయిల్‌కొండ: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్‌లు, కళాశాలలు, కేజీబీవీల్లో విద్యార్థులకు సంబంధిత మాత్రలు వేయించనున్నట్లు కొత్లాబాద్ పీహెచ్‌సీ వైద్యులు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలను వివరించారు. వికారము, రక్తహీనత, కడుపులోమంట, ఏకాగ్రత లేకపోవడం, మలం నుంచి నూలిపురుగులు పడడం, పొట్ట ఉబ్బినట్లు ఉండడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత



విద్యార్థులతో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆల్‌ఇండియా సౌత్‌జోన్ పోటీలలో పాల్గొని ఆర్చరీ, కోకో, వాలీబాల్ పోటీలలో ప్రతిభ చూపారు. ఈమేరకు పోటీలలో పాల్గొన్న వారికి కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా సులువుగా ఉద్యోగాలు పొందవచ్చన్నారు. అదేవిధంగా ఆటలతో మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో పీయూ పీడీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, లావణ్య, విజయలక్ష్మి, సురయజబీన్ పాల్గొన్నారు.

విద్య, ఆరోగ్య రక్షణకు చేయూత



నోటు పుస్తకాలు అందజేస్తున్న స్వామి మునీశ్వర నందజీ తదితరులు

దేవరకద్ర: పేదల విద్య, ఆరోగ్య రక్షణకు భారత సేవాశ్రమ సంఘం చేయూత అందిస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి స్వామి మునీశ్వర నందజీ అన్నారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలకు 300 నోటు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల కోసం భారత సేవాశ్రమ సంఘం పని చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో లయన్ నటరాజ్, సంఘం అధ్యక్షుడు అశ్విని చంద్ర శేఖర్, సమన్వయకర్త బాబుల్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలింపునకు అనుమతి ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న ఆలయ నిర్వాహకులు

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై వెలిసిన రామలింగేశ్వరస్వామి ఆలయం దారి మార్గంలో సీసీరోడ్డు నిర్మాణం కోసం .. ఇసుక తరలించడానికి అనుమతి ఇవ్వాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు. స్థానిక కార్యాలయం వద్ద బుధవారం తహసీల్దార్ బ్రహ్మంగౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దాతల సాయంతో గుట్టపైకి సీసీరోడ్డు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈమేరకు కావాల్సిన ఇసుకను తరలించుకునే విధంగా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బగ్గి కృష్ణయ్య, బాలనర్సిములు, ఎన్‌టీగౌడ్, మహేందర్, రాజేష్‌గౌడ్, అస్కని నరేందర్, నగేష్, కృష్ణ, గోపి ఉన్నారు.

సైకాలజిస్ట్‌కు పురస్కారం

జడ్చర్ల టౌన్: ప్రముఖ జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అందించనున్న సప్తపది పురస్కారానికి జడ్చర్లకు చెందిన సైకాలజిస్ట్ పూదత్తు కృష్ణమోహన్-సునీత దంపతులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌రెడ్డి నుంచి వారికి ఆహ్వానం అందింది. గురువారం సాయంత్రం హైదరాబాద్ త్యాగరాయ గానసభలో జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని స్వీకరించనున్నట్లు కృష్ణమోహన్ తెలిపారు.

ప్రభుత్వ కళాశాలకు పోదాం

- ఆసక్తి చూపిస్తున్న గ్రామీణ విద్యార్థులు
- భారీగా దరఖాస్తులు



ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్‌కళాశాల

జడ్చర్ల టౌన్: పట్టణంలోని కో ఎడ్యుకేషన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేందుకు గ్రామీణ విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రవేశాలకోసం దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఇంటర్ ప్రథమ ఏడాదికోసం గత సోమవారం సాయంత్రం వరకు 300లకుపైగా దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం ఫేస్ 1 ప్రవేశాల గడువు మాత్రమే కొనసాగుతోంది. ప్రవేశాల తుది గడువు ముగిసేనాటికి మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

అధ్యాపక బృందం ప్రచారం

ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ తన అధ్యాపకులతో కలసి పది పూర్తిచేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కళాశాలలోని వసతుల గూర్చి వివరిస్తున్నారు. కళాశాలలో ఉచిత విద్యను అందిస్తున్నామని, రూపాయి ఖర్చులేకుండా ఇంటర్ పూర్తిచేయిస్తామని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. దాంతోపాటు నాణ్యమైన విద్య అందిస్తామని భరోసా ఇస్తున్నారు. గత ఏడాది జనవరి నుంచి పరీక్షల వరకు మధ్యాహ్న భోజనం కల్పించటాన్ని తెలియజేస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ తరువాత మధ్యాహ్న భోజనం కొనసాగిస్తామని చెబుతున్నారు. ప్రైవేట్‌లో వేలకు వేలు ఫీజులు చెల్లించలేని పేద, మధ్యతరగతి వారికి ఎంతో మేలు జరుగుతుందని అధ్యాపక బృందం అంటోంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోందని బృందం చెబుతోంది.

కాగా కళాశాలకు హాస్టళ్లు దగ్గరుంటే మరిన్ని అడ్మిషన్లు పెరిగే అవకాశం కనిపిస్తోంది. అయితే బాయ్స్ హాస్టల్ కళాశాలకు 3కి.మీ దూరంలో ఉండటం కొంత ప్రతికూలంగా మారింది. ఈ విషయంలో అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే బాలికల హాస్టల్‌ను సైతం కళాశాలకు సమీపంలో ఏర్పాటు చేస్తే వారి సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశాలున్నాయి.

ఇవీ కోర్సులు

కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ లాంటి సాధారణ కోర్సులతోపాటు వొకేషనల్‌లో ఏఈటీ, సీటీ, ఈటీ కోర్సులు ఇంగ్లీష్, తెలుగు మీడియంలో అందుబాటులో ఉన్నాయి.

ప్రవేశ పరీక్షలకు సన్నద్ధం చేస్తాం

గత ఏడాది స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో జనవరి నుంచి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగలిగాం. ఈ ఏడాది సెప్టెంబర్ తరువాత తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం అందిస్తాం. అలాగే ఇంజినీరింగ్ తదితర ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యేలా విద్యార్థులకు ప్రారంభం నుంచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయిస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులకు పై రెండు విషయాలు తెలియజేస్తున్నాం.

– రఘురాం, అధ్యాపకుడు, కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల

ప్రవేశాలు పెరిగేలా చర్యలు

కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేందుకు సమష్టి కృషితో ముందుకు సాగుతున్నాం. ఆశించినట్లుగానే ఇప్పటి వరకు 300 వరకు దరఖాస్తులు వచ్చాయి. మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశాలున్నాయి. వీటిలో కొందరు వివిధ కారణాలతో ప్రవేశం తీసుకోకపోవచ్చు. అయినప్పటికీ ఈ ఏడాది కనీసం 400 వరకు అడ్మిషన్లు జరిగేలా కృషిచేస్తున్నాం.

– ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్, కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల



కళాశాలలో చేరాలని విద్యార్థులను కోరుతున్న అధ్యాపకబృందం

మొహర్రంను సాంస్కృతిక జాబితాలో చేర్చాలి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మత సామరస్యానికి ప్రతీక అయిన మొహర్రంను తెలంగాణ సాంస్కృతిక పండుగల జాబితాలో చేర్చాలని.. పీర్ల పండుగ నిర్వాహకుల సంఘం నాయకులు ఎంఏ రహీం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణచౌరస్తాలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన పీర్ల పండుగను కుల మతాలకతీతంగా ఘనంగా నిర్వహిస్తారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పీర్ల పండుగ భాగమైందన్నారు. ఇటువంటి పీర్ల పండుగను రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అనేక గ్రామాల్లో పీర్ల పండుగ నిర్వహణ కోసం నిజాం ప్రభుత్వం కేటాయించిన మాన్యాలు అన్యాక్రాంతమైనా చోద్యం చూశారని విమర్శించారు. ఆంధ్ర పాలకుల సమయంలోనూ పండుగ నిర్లక్ష్యానికి గురైందన్నారు. రాష్ట్రం సాధించుకున్నాకైనా పండుగకు గుర్తింపు వస్తదని ఆశించామని.. కానీ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా గుర్తింపు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. పండుగ నిర్వహణకు ప్రభుత్వం గ్రాంట్ రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంఏ రహీం, గట్టన్న ముదిరాజ్, ఎండీ సమీర్ మియా, అశోక్‌గౌడ్, ఎండీ మౌలానా, హనుమప్ప, బాబురావు, ఎడ్ల భాస్కర్, డి.నర్సిములు, రఘు, మహిపాల్, నరేష్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.